క్లుప్తంగా

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ గణేశ్‌రెడ్డి

దుబ్బాకటౌన్: అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేశ్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరధిలోని ధర్మాజీపేటలో ఎస్డీఎఫ్ నిధులతో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. పనులను ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తున్నామన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే తగు చర్యలు తప్పవన్నారు.

కష్టపడి చదివి ప్రయోజకులు కావాలి



విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ మానస

హుస్నాబాద్‌రూరల్: విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని ఎంపీపీ లకావత్ మానస అన్నారు. బుధవారం జిల్లెలగడ్డలోని గిరిజన గురుకుల విద్యాలయం విద్యార్థులకు దుస్తులు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు బంగారు భవిష్యత్ కోసం కోట్ల నిధులను ఖర్చు చేసి గురుకులాలను నిర్మించిందన్నారు. గురుకులాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లావుడ్య స్వరూప, ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా



మాట్లాడుతున్న ఎంపీపీ కృష్ణారెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): ప్రముఖ ప్రసిద్ధ బెక్కల్ రామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం బెక్కల్ రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే ఆలయాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చొరవతో మంజూరైన రూ.3లక్షల నిధులతో నీటివసతుల కల్పనకు పనులు ప్రారంభించామన్నారు. ఆలయా అభివృద్ధికి తనవంతుగా రూ.5లక్షల నిధులు కేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ ఎన్నిక



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు

మద్దూరు(హుస్నాబాద్): దూల్మిట్ట మండలంలోని ప్రముఖ ప్రసిద్ధ బెక్కల్ రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. దేవదాయ శాఖ ఏఈఓ విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ లింగారెడ్డి డైరెక్టర్లతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లను, చైర్మన్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): గడిచిన ఎనిమిదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చెర్ల పద్మ అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీ మహిళా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, నేతలు మమత, స్వరూప, స్వప్న, వాణి పాల్గొన్నారు.

విద్యావ్యవస్థ బలోపేతమే లక్ష్యం

- 'మన ఊరు–మన బడి'తో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు
- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



హుస్నాబాద్: పాఠశాలలో గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్: విద్యావ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అన్నారు. 'మన ఊరు–మన బడి'లో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ.10లక్షల వ్యయంతో చేపట్టిను మౌలిక వసతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు 'మన ఊరు–మన బడి' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించారన్నారు. పోటీ ప్రపంచంలో ఎక్కడికి వెళ్లిన ఇంగ్లిష్ అత్యవసరమని, అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టారన్నారు. కిచెన్ షెడ్, టాయిలెట్లు, ప్రహరీ, అదనపు తరగతి గదులు, ఫర్నిచర్, డైనింగ్ హాల్ నిర్మాణం, డ్యూయల్ డెస్క్‌లతో పాటు భవన మరమ్మతులు చేసి రంగులు వేయడం ద్వారా పాఠశాలల రూపురేఖలు మారాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 1000 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థులు చదువుకొని నియోజకవర్గానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ కోరారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, వైస్ చైర్‌పర్సన్ అనిత, మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, ఎంఈఓ దేశిరెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాస్, నళినిదేవి, భాగ్యరెడ్డి, హెచ్ఎం రవీందర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు బండారి మనీల, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలో 'మన ఊరు–మన బడి' కార్యక్రమంలో భాగంగా గోవర్ధనగిరి, అంతక్కపేట గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేపట్టిన పలు వసతులను ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, జెడ్పీటీసీ మంగ, ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని కూచనపెల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 'మన ఊరు–మన బడి' కింద ఆధునీకరించిన తరగతి గదులను బుధవారం ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ లకావత్ మానస, డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తొగుట(దుబ్బాక): ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని ఎంపీపీ లతానరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఘనపురంలో 'మన ఊరు–మన బడి' నిధులతో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని బుధవారం ఎంపీపీ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటమ్మ, ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ హరికృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ కొమురయ్య, రైతుబంధు మండల అధ్యక్షుడు కనకయ్య, ఎంపీటీసీ శరత్, విద్యా కమిటీ చైర్మన్ రామస్వామి, ఎంపీడీవో శ్రీధర్, ఎంఈవో యాదవరెడ్డి, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతన హంగులతో సర్కారు బడులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి(సిద్దిపేట): సర్కారు పాఠశాలల్లో వసతులు కల్పించి నూతన హంగులతో తీర్చిదిద్దుతున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. మండలంలోని గుండారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 'మన ఊరు–మన బడి' కార్యక్రమంలో 41.09 లక్షలతో నిర్మించిన అభివృద్ధి పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. గ్రామీణ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నందుకు సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, ఎంపీడీఓ రాము, ఎంఈఓ పావని, ఏఎంసీ చైర్మన్ రాజయ్య, సర్పంచ్ లావణ్య, ఎంపీటీసీ లత పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి చర్యలు



ములుగు(గజ్వేల్): పలు వసతులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ జయమ్మ

ములుగు(గజ్వేల్): మండలంలోని కొక్కొండ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 'మన ఊరు–మన బడి' కార్యక్రమంలో భాగంగా రూ.10లక్షల నిధులతో పూర్తి చేసిన వివిధ అభివృద్ధి పనులను జెడ్పీటీసీ సర్సంపల్లి జయమ్మ, సర్పంచ్ బంగ్ల గణేశ్‌తో కలసి బుధవారం ఆమె ప్రారంభించారు. అదేవిధంగా రూ.10లక్షల నిధులతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అంజన్‌గౌడ్, యాదయ్య, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ నర్సింగరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'మా గ్రామాన్ని హుస్నాబాద్‌లో విలీనం చేయాలి'



ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అక్కన్నపేట(హుస్నాబాద్): మా గ్రామాన్ని హుస్నాబాద్‌లో కలపాలని ఎనిమిదేళ్లుగా విన్నవించుకుంటున్నా పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను గ్రామస్తులు అడ్డుకున్నారు. బుధవారం మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో 'మన ఊరు–మన బడి' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవానికి వెళ్తున్న క్రమంలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు నిరసన సెగ తాకింది. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు మాట్లాడుతూ.. గతంలో పలుమార్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారని, ఆ హామీని నెలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కూతవేటు దూరంలో ఉన్న హుస్నాబాద్‌ను కాదని, సరిగా రవాణా సౌకర్యం లేని అక్కన్నపేట మండలంలో గోవర్ధనగిరి గ్రామాన్ని కలిపి గ్రామస్తులను ఇబ్బందుల పాలు జేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా గోవర్ధనగిరి గ్రామాన్ని వెంటనే హుస్నాబాద్‌లో విలీనం చేయాలని లేనిపక్షంలో అడుగడుగునా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేశ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జేరిపోతుల అంజయ్య, నాయకులు యాట బాబు, చాట బోయిన కొమురయ్య తదితరులు ఉన్నారు.

చిత్తశుద్ధి నాయకత్వానికి ప్రతీక మంత్రి హరీశ్‌రావు



కోమటిచెరువులో బోటింగ్ చేస్తున్న దేవులపల్లి అమర్, తదితరులు

సిద్దిపేటజోన్: పట్టుదల, చిత్తశుద్ధి, అంకితభావంతో ఉన్న నాయకత్వానికి మంత్రి హరీశ్‌రావు ప్రతీక అని, ప్రతీ నియోజకవర్గానికి హరీశ్‌రావు లాంటి నాయకుడు ఉంటే రాష్ట్ర రూపురేఖలు మారిపోతాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ కొనియాడారు. బుధవారం ఆయన సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోమటిచెరువు(మినీ ట్యాంక్ బండ్)ను సందర్శించారు. నెక్లెస్ రోడ్డు, నీటిపై తేలియాడే వంతెన పరిశీలించారు. అనంతరం చెరువులో బోటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన అవిశ్రాంతంగా శ్రమిస్తూ అభివృద్ధికి తన నియోజకవర్గం కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన హరీశ్‌రావు పనితీరు ప్రశంసనీయమని కితాబిచ్చారు. తాను ఒకప్పుడు చూసిన సిద్దిపేట, ఇప్పుడు సిద్దిపేటకు చాలా తేడా ఉందని తెలిపారు. ఆయన వెంట తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు విరహత్, రంగాచారి, ప్రజాతంత్ర దినపత్రిక ఎడిటర్ దేవులపల్లి అజయ్ తదితరులు ఉన్నారు.

ఖోఖోలో విద్యార్థుల ప్రతిభ



క్రీడాకారులను అభినందిస్తున్న కరస్పాండెంట్

గజ్వేల్‌రూరల్: గజ్వేల్‌లో నిర్వహించిన డివిజన్ స్థాయి ఖోఖో పోటీల్లో ప్రజ్ఞాపూర్‌లోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటి తృతీయ స్థానంలో నిలిచినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ గోపీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 31న గజ్వేల్‌లో జరిగిన అండర్ 17 ఖోఖో పోటీల్లో గజ్వేల్ డివిజన్ పరిధిలోని 18 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన క్రీడా జట్లు పాల్గొనగా ప్రజ్ఞాపూర్‌లోని సేయింట్ మేరీస్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటి తృతీయ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఖోఖో జట్టు కెప్టెన్ నవదీప్‌తో పాటు క్రీడాకారులను అభినందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ థామస్‌రెఎడ్డి, ప్రిన్సిపాల్ రాయప్ప, పీఈటీలు బాబు, వెంకటేశ్, నవీన్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ సీసీరోడ్డు పనులు ప్రారంభం

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని రసులాబాద్ గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్, వార్డుసభ్యులు రాములు, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

◆ సమస్యల పరిష్కారానికి చర్యలు

చేర్యాల(సిద్దిపేట): పట్టణ పరిధిలోని పదో వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వార్డు బీఆర్ఎస్ ఇన్‌చార్జి తాడెం రంజిత కృష్ణమూర్తి అన్నారు. బుధవారం వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యలు తీర్చేందుకు గాను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్‌రావు, కిష్టయ్య, కొండయ్య, భిక్షపతి, మానస, సిద్ధిలింగం, సిద్ధిరాములు, ఇన్నారెడ్డి, తిరుపతి, బాచి, పరశురాములు, ప్రసాద్ పాల్గొన్నారు.

◆ సీసీరోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు

దుబ్బాకటౌన్: మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీరోడ్ల మరమ్మతులకు రూ.10 లక్షల చొప్పున ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరయ్యాయని జెడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దుబ్బాక ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధులు మంజూరు చేయించిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, మంత్రి హరీశ్‌రావు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ కృషితో గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

◆ లక్ష్మీనర్సింహస్వామి హుండీ ఆదాయం రూ.1.14లక్షలు

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి లక్ష్మీనర్సింహస్వామి ఆలయ హుండా ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. మొత్తం ఆదాయం 1లక్ష 14 వేల 667 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈఓ రంగారావు తెలిపారు. 2022 నవంబర్ నుంచి నేటివరకు వచ్చిన ఈ ఆదాయాన్ని బెజ్జంకి యూనియన్ బ్యాంక్‌లో జమ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పూజారి మధుసూదనాచారి, అకౌంటెంట్ సునిత, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.జ

◆ విద్యార్థులకు అల్పాహారం పంపిణీ



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతుల నిర్వహణలో భాగంగా విద్యార్థులు ఇబ్బందులకు గురికాకుండా మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అల్పాహారం పంపిణీ కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. సాయంత్రం పండ్లు, ఇతర ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

◆ అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

సిద్దిపేటఎడ్యుకేషన్: ఇంటర్మీడియట్‌లో కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణులయ్యేందుకు అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శాడ సత్యనారాయణరెడ్డి సూచించారు. ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొంది రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం అధ్యాపకులు ప్రిన్సిపాల్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు కనకచంద్రం, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, వెంకటరమణ, విజయభాస్కర్, సత్యనారాయణ, గంగాధర్, ప్రసాద్‌కుమార్, రాజశేఖర్, ఫాతిమా, కౌసర్, రేవంత్, నవనీత, శ్రీనివాస్, కొమురయ్య, యూసూఫ్‌బాబ, చంద్రయ్య పాల్గొన్నారు.

◆ సైక్లిస్ట్ క్రీడాకారుడికి ట్రాక్ సైకిల్ ఇప్పించాలి

హుస్నాబాద్: జాతీయ స్థాయిలో ట్రాక్ సైక్లింగ్ పోటీల్లో పాల్గొనే హుస్నాబాద్ పట్టణానికి చెందిన క్రీడాకారుడికి ట్రాక్ సైకిల్ ఇప్పించాలని కోరుతూ జాతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి బుధవారం ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. పట్టణానికి చెందిన వరయోగుల అన్వేశ్ ప్రతిభ గల సైక్లిస్ట్ క్రీడాకారుడిని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం ద్వారా కానీ, స్వయంగా ఇప్పించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశాడు.



వర్గల్‌లో పాఠశాల ప్రారంభోత్సవంలో ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ, కలెక్టర్

గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ విద్య

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

వర్గల్(గజ్వేల్): విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేయడమే లక్ష్యంగా ప్రభుత్వం 'మన ఊరు–మన బడి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. వర్గల్, గుంటిపల్లి పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతులను బుధవారం ఆయన ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, హన్మంతు, జెడ్పీటీసీ బాలుయాదవ్, ఎంపీపీ లతరమేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నాగరాజు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, గడా ఓఎస్డీ ముత్యంరెడ్డి, ఎంపీడీఓ స్వర్ణకుమారి, ఎంఈఓ సునీత, తహసీల్దార్ సతీశ్‌కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ మల్లేశ్ పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మౌలిక వసతులను కల్పిస్తూ కార్పొరేట్ విద్యనందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. 'మన ఊరు–మన బడి' కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పిడిచెడ్, కొల్గూరు, బెజుగామ, జాలిగామ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మించిన అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, ఎంపీపీ దాసరి అమరావతి, జెడ్పీటీసీ మల్లేశం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండ మధు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మెరుగైన వసతులు ఉండేలా..

కొండపాక(గజ్వేల్): కార్పొరేట్ పాఠశాలల కంటే మెరుగైన వసతులు ఉండేలా ప్రభుత్వం 'మన ఊరు–మన బడి' పథకాన్ని అమలు చేసిందని కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ పేర్కొన్నారు. మండలంలోని దుద్దెడ, కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో పథకంలో జరిగిన పనులను బుధవారం ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్‌లు ఆరెపల్లి మహాదేవ్‌గౌడ్, జయంతిలతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు సద్గుణ, ఎంపీపీ సుగుణ, ఈడబ్ల్యూడీసీ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, డీఈ మధుసూదన్, గడా అధికారి ముత్యంరెడ్డి, ఎంపీడీఓ రాంరెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ దుర్గయ్య, సర్పంచ్‌ల కిరణ్‌కుమార్, మహిపాల్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

- జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ



రుద్రారం పాఠశాలలో పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

మిరుదొడ్డి(దుబ్బాక): సర్కార్ బడుల్లో చదివే ప్రతీ నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యనందించడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. మండల కేంద్రమైన మిరుదొడ్డిలోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం 'మన ఊరు–మన బడి' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పలు పనులను ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, ఎంపీపీ గజ్జెల సాయిలు, జెడ్పీటీసీ సూకూరి లక్ష్మీలింగం, ఎంఈఓ జోగు ప్రభుదాస్, డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, సర్పంచ్‌లు రాములు, బాల్‌నర్సింహులు, శ్రీనివాస్, ఎంపీటీసీలు సుతారి నర్సింహులు, లక్ష్మి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కొత్త రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): విద్యాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. అక్బర్‌పేట–భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం ప్రాథమిక పాఠశాలలో బుధవారం 'మన ఊరు–మన బడి'లో భాగంగా చేపట్టిన వసతులను జిల్లా జాయింట్ కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లన్నగారి శాంతమ్మ, బీజేపీ జిల్లా నాయకుడు మల్లన్నగారి భిక్షపతి, మండల అధ్యక్షుడు ఎల్ముల దేవరాజు, పాఠశాల హెచ్ఎం ర్యాకం మల్లేశం, ఉపాధ్యాయులు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకరూరల్: మండలంలోని పద్మనాభునిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, ఎంపీపీ పుష్పలత, ఎంపీడీఓ భాస్కరశర్మ, సర్పంచ్ పరశురాములు, ఎంపీటీసీ మాధవి తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక అభివృద్ధి ముత్యంరెడ్డి ఘనతే

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



పాదయాత్రలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

తొగుట(దుబ్బాక): దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చేసిన ఘనత దివంగత చెరుకు ముత్యంరెడ్డికే దక్కిందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద మాసాన్‌పల్లి గ్రామంలో హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా దుబ్బాక ఆత్మ గౌరవ యాత్రను ముత్యంరెడ్డి సతీమణి చెరుకు విజయలక్ష్మి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రను స్ఫూర్తిగా తీసుకొని దుబ్బాక ఆత్మగౌరవ యాత్ర చేపట్టామని తెలిపారు. యాత్రలో పల్లె పల్లెన ప్రతి గడప గడపకూ తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటామన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గద్దెదింపడమే తమ లక్ష్యమన్నారు. కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. పాదయాత్రకు ముందు తుక్కాపూర్‌లోని చెరుకు ముత్యంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెద్ద మాసాన్‌పల్లి రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సీతారాంరెడ్డి, కర్నాల శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, టీపీసీసీ ఫిషర్‌మెన్ కార్యదర్శి తిరుపతి, తొగుట, మిరుదొడ్డి, దుబ్బాక, దౌల్తాబాద్, రాయపోల్, చేగుంట, నార్సింగ్ మండలాల పార్టీ అధ్యక్షుడు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ క్రికెట్ టోర్నీ అట్టహాసంగా నిర్వహిస్తాం


- నిర్వాహకులు వేణుగోపాల్‌రెడ్డి, మల్లికార్జున్



మాట్లాడుతున్న వేణుగోపాల్‌రెడ్డి, మల్లికార్జున్

సిద్దిపేటఎడ్యుకేషన్: సీఎం కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ సీజన్–3ని అట్టహాసంగా నిర్వహించనున్నట్లు టోర్నీ ఆర్గనైజర్లు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కలకుంట్ల మల్లికార్జున్‌లు చెప్పారు. బుధవారం పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మట్లాడారు. మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో గ్రామీణ ప్రాంత యువతలోని క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి ప్రతీ సంవత్సరం ఈ ట్రోఫీని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. టోర్నీకి అపూర్వ స్పందన లభించిందని, కేవలం 20రోజుల్లో నియోజకవర్గ స్థాయిలో 368 జట్లు టోర్నీలో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు. ఉప్పల్ స్టేడియం తరహాలో స్టేడియంలో కొత్త హంగులను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. క్రీడాభిమానులు వీక్షించేందుకు స్టేడియంలో భారీ స్క్రీన్‌ను ఏర్పాటు చేయిస్తున్న మంత్రి హరీశ్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టోర్నీకి మొత్తం 5600ల మంది క్రీడాకారులు పాల్గొంటుండగా... క్రీడా, సినీ ప్రముఖులు హాజరుకానున్నట్లు వివరించారు. టోర్నీకి దరఖాస్తు చేసుకున్న జట్లకు ఈ నెల 5న ఉదయం 10గంటలకు స్టేడియంలో డ్రా తీయనున్నట్లు చెప్పారు. అన్ని జట్లు పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో విజయ్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

నంగునూరు(సిద్దిపేట): పీఆర్టీయూ నూతన సంవత్సర డైరీని బుధవారం ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి గట్లమల్యాలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రాజం, మండలాధ్యక్షుడు పార్థసారథి, సత్యనారాయణరెడ్డి, నగేశ్, కనకయ్య, రవి, రామస్వామి పాల్గొన్నారు.